ఏళ్ళ తర్వాత
ఎదురుపడిన ప్రేయసి
భయంకరమయిన
జబ్బుతో బాధపడే
భర్తకి భార్య అయితే
కర్తవ్యం?




# కనిపించని చీకటి

"డాక్టరుగారూ! ఇదేనండీ మా ఇల్లు!" కారుదిగి వెనకడోర్ తీస్తూ అన్నాడు భుజంగరావు

డాక్టర్ రమణమూర్తి కారు దిగి భుజంగరావు చెప్పిన ఇంటివేపు చూశాడు

రెండంతస్తుల మేడ

ఆ మేడ భుజంగరావు అంతస్తుని సూచిస్తున్నట్లుగా ఠీవిగా, ఉదయపు ఎండలో మెరిసిపోతోంది.

"రండి డాక్టర్!"

రమణమూర్తి భుజంగరావు వెంట లోపలికి నడిచాడు.

హాల్లో వున్న సోఫాని చూపిస్తూ-

"డాక్టరుగారూ ఇలా కూర్చోండి!" అన్నాడు భుజంగరావు

"పేషెంటు ఎక్కడ?" రమణమూర్తి ప్రశ్నించాడు

"మేడమీద వున్నాడు! ముందుకొద్దిగా కాఫీతీసుకోండి తర్వాత పైకి వెడదాం!"

"ఇప్పుడేం వద్దండి! ముందు నేను పేషెంట్‌ని చూడాలి!" అన్నాడు రమణమూర్తి!

"సరే మీ ఇష్టం!" అంటూ భుజంగరావు మేడమీదకి దారితీశాడు

రమణమూర్తి అతని వెనకాలే వెళ్లాడు!

మేడమీద వరసగా నాలుగు గదులున్నాయి భుజంగరావు మొదటి గది ముందు నిలిచి కర్టెన్ తొలగించాడు

"రండి డాక్టర్!" అన్నాడు

రమణమూర్తి లోపలకు అడుగుపెట్టి చుట్టూ చూశాడు

గది చాలా విశాలంగా వుంది. కిటికీలకు



సిల్కు కర్టెన్లు వేలాడుతున్నాయి. గది మధ్యలో ఆకుపచ్చని కార్పెట్! ఒక ప్రక్కగా పెద్ద సోఫా! మరొక వేపు మంచం ఆ మంచం మీద ఎవరో వున్నట్లుగా చిన్న కదలిక!

భుజంగరావు మంచం దగ్గిరికి నడిచాడు దుప్పటి తొలగించి—

"బాబూ! రాజా!" అని పిలిచాడు మెల్లగా!

'ఊ' అని మూలిగి చిన్నగా కదిలాడు

"డాక్టరుగారు వచ్చారు బాబు!"

డాక్టరైన రమణమూర్తి కూడా ఆ పేషెంటుని చూసి వులిక్కిపడ్డాడు

"డాక్టరుగారూ! ఇతడేనండీ నా కొడుకు రాజా! ప్రస్తుతం మీ పేషెంటు" అన్నాడు భుజంగరావు!

రమణమూర్తి దగ్గరగా వెళ్ళాడు

రాజా అస్థిపంజరంలా వున్నాడు! శరీరమంతా నల్లని కప్పేసిపోయింది!

భుజంగరావు పక్కనున్న కుర్చీ మంచం దగ్గరగా జరిపాడు. రమణమూర్తి కుర్చీలో కూర్చుని పేషెంటుని పరీక్ష చేశాడు

భుజంగరావు డాక్టరు ముఖంలోకి ఆత్రంగా చూస్తున్నాడు

పదిహేను నిముషాలు గడిచాయి.

రమణమూర్తి కుర్చీలోంచి లేచాడు.

"ఎలా వుంది డాక్టర్!"

పేషెంటు ముందు మాట్లాడటం రమణమూర్తికి ఇష్టంలేదు

"కిందికి నడదాం రండి!" అన్నాడు

ఇద్దరూ క్రిందకి వచ్చారు హాల్లోవున్న వాష్‌బేసిన్ దగ్గర చేతులు కడుక్కుని రమణమూర్తి సోఫాలో కూర్చున్నాడు భుజంగరావు ఆతనికెదురుగా కూర్చున్నాడు

"డాక్టరుగారూ! రాజా నా ఒక్కగానొక్క కొడుకండీ! వాడిమీదే నా ప్రాణాలన్నీ పెట్టుకుని బ్రతుకుతున్నాను మీరు వాడిని కాపాడాలి డాక్టర్!"

భుజంగరావు కంఠం వణికింది.

రమణమూర్తి ఆయనవేపు చూశాడు.

ఠీవిగా, హుందాగా వుండే ఆరడుగుల భారీ విగ్రహం ఆయనది. ఆ క్షణంలో ఆయన తుఫానుగాలికి వణికిపోతున్న మహావృక్షంలా కన్పించాడు

భుజంగరావు కండువాతో ముఖం తుడుచుకుని మళ్ళా చెప్పసాగాడు "డాక్టర్ రాజాకి అయిదేళ్ళ వయస్సప్పుడు వాడి తల్లి చనిపోయిందండీ! నన్ను మళ్ళా పెళ్ళి చేసుకోమని బంధువులు ఎంతో వత్తిడి చేశారు కానీ రాజా కోసం పెళ్ళి మానుకున్నాను. వ్యాపారం — రాజా ఇవే నా రెండు కళ్ళుగా బ్రతికాను! రాజా బి.ఎ. ఫస్టు క్లాసులో పాసయ్యాడు డాక్టర్! ఆ రోజు ఎంతో పొంగిపోయాను ఇక వాడికి పెళ్ళిచేసి ఈ వ్యాపారమంతా వాడి చేతిలో పెట్టి విశ్రాంతి తీసుకోవాలనుకున్నాను. కాని డాక్టర్! నా ఆశలన్నీ అడియాసలయ్యాయి! వాడికీ మాయదారి రోగం వచ్చింది. ఎంతమంది డాక్టర్లకు చూపించినా ప్రయోజనం లేకపోయింది డాక్టరుగారూ! తల్లిదండ్రులు చేసిన పాపాలు పిల్లలపాలిట దురదృష్టమౌతుందట! నేను క్రిందటి జన్మలో ఏ పాపం చేశానో,"

భుజంగరావు ఇక ఆపై మాట్లాడలేక

పోయాడు. కూడా ముఖంమీద కప్పుకున్నాడు.

రమణమూర్తి జాలిగా చూశాడు. డాక్టరుగా ప్రాక్టీసు పెట్టినప్పటి నుండీ బాధలు, ఏడుపులు వినడం అలవాటే. అది కూడా తన డ్యూటీలో ఒక భాగంగా భావించాడు. కానీ ఎన్నడూ చలించలేదు. కానీ ఇవ్వాళ భుజంగరావు బాధ చూస్తోంటే అతని మనసు ఆర్ద్రమైపోతోంది!

"డాక్టర్! చిన్నప్పట్నుంచీ వాడు తల నొప్పి కూడా ఎరగడు. పచ్చగా దబ్బపండు ఛాయలో వుండేవాడు! కాలేజీ ఛాంపియన్! అటువంటివాడు ఎనిమిదేళ్ళనుండీ మంచంలో వున్నాడు డాక్టరుగారూ వాడి బాధ చూడలేకుండా వున్నానండీ. వాడి ప్రాణాలు, నా ప్రాణాలు కూడా మీ చేతుల్లో పెడుతున్నాను డాక్టర్. వాడిని మీరెలాగైనా మళ్లా మామూలు మనిషిని చేయాలి! ఈమధ్యనే మీరు పారిస్ నుండి వచ్చారని తెలిసింది. మీ హస్తవాసి మంచిదని అందరూ చెప్పుకుంటోంటే ఎంతో ఆశతో వచ్చాను! నా వంశం నిలబెట్టండి డాక్టర్!"

ఉద్వేగంగా చెప్పాడు భుజంగరావు.

రమణమూర్తి ఆయన భుజం మీద చెయ్యి వేశాడు.

"బాధపడకండి. నా శాయశక్తులా ప్రయత్నిస్తాను! తప్పకుండా నయమవుతుంది"

భుజంగరావు కళ్లు తుడుచుకున్నాడు.


"డాక్టరుగారూ! మీరా మాటన్నారు! ఇక నాకు నిశ్చింత!" అన్నాడు తృప్తిగా.

ఇంతలో లోపలి నుండి-

"మావయ్యా!" అంటూ సన్నగొంతు వినిపించింది.

"అదేమిటమ్మా! అక్కడే నిలబడిపోయావ్! వచ్చావేం రాత్రి!" భుజంగ

## సంస్కృత గ్రామం!




సంస్కృత భాషకు పూర్వం ఎంతో ప్రాముఖ్యత ఉండేది. అయితే రాను...రాను...ఆ భాష ప్రాభవం తగ్గిపోతోంది ఎడారిలో ఒయాసిస్సులాగా...సంస్కృత భాషకో శుభవార్త! కర్ణాటకా రాష్ట్రంలోని మట్టూరు గ్రామంలోని ప్రజలు సంస్కృత భాషను తమ గ్రామంలో వాడుక భాషగా చెయ్యాలనే నిశ్చయానికి వచ్చారు! ప్రస్తుతం ఆ గ్రామంలోని మూడు వందల కుటుంబాలలో సంస్కృత భాషే వాడుకభాష అయిపోయింది! మనదేశంలో...అంత ఎక్కువ సంఖ్యలో...సంస్కృతాన్ని మాట్లాడగలిగిన వాళ్ళు ఆ గ్రామంలోనే ఉన్నారట కూడా! అలా ఆ గ్రామాన్ని సంస్కృత గ్రామంగా...రూపొందించడానికి అక్కడి వారంతా కృషి చేస్తున్నారు

—జూపిటర్

రావు అన్నాడు.

కర్టెను వెనక గాజులు గలగలలాడాయి

ఆ తర్వాత కాలి గజ్జెల చిరుమోత మెల్లమెల్లగా దగ్గరవసాగింది. రమణమూర్తి తలెత్తి చూశాడు

ఆ నడక... ఆ రూపం...

రమణమూర్తి వులిక్కిపడ్డాడు!

అతని మనస్సులో సముద్రపు కెరటం ఒక్కసారిగా వువ్వెత్తున ఎగసినట్లయింది!

రెప్ప వెయ్యడం మర్చిపోయాడు

"మా కోడలు శారద డాక్టరుగారూ!"

శారద...

అవును శారదే!

గుండెల్లో కోటి జలపాతాల హోరు!

మనస్సులో శతకోటి పిడుగులు పడిన ధ్వని!

రమణమూర్తి అతికష్టంమీద నిలద్రొక్కుకున్నాడు.

శారద ట్రై టేబుల్ మీద పెట్టింది.

"శారదా! డాక్టర్ రమణమూర్తిగారు వీరే మనపాలిటి దేవుడు!"

శారదా తలెత్తింది.

రెండు చేతులూ జోడించి నమస్కరించబోయింది. కాని చేతులు కదల్లేదు నోట్లోంచి మాటలు బయటికి రాలేదు రమణమూర్తి వేపు తెల్లబోయి చూడసాగింది.

"శారదా! డాక్టరుగారికి టిఫిను ప్లేటు ఇవ్వు!"

భుజంగరావు మాటతో ఇద్దరూ ఈ లోకంలోకి వచ్చారు

శారద ప్లేట్లు టేబిల్ పై సర్దింది రమణమూర్తి ఆ ప్లేటువేపు చూశాడు.

ఇడ్లీ, పూరీ, ఆమ్లెట్లు - యాపిల్ ముక్కలు ఒక్కొక్క ప్లేట్లో వున్నాయి

"తీసుకోండి డాక్టర్" అన్నాడు భుజంగరావు

"ఇవన్నీ నాకేనా?" ఆశ్చర్యంగా అడిగాడు రమణమూర్తి

"ఎక్కువేమీలేవు! నెమ్మదిగా తినండి డాక్టర్! నేనిప్పుడే వస్తాను! శారదా! డాక్టరుగారు అవన్నీ తినేలా చూడాల్సిన బాధ్యత నీదేనమ్మా" అని భుజంగరావు బయటికి వెళ్లాడు

"తీసుకోండి" ప్లేట్లు రమణమూర్తి ముందుకు జరిపింది శారద

రమణమూర్తి ఆమెవేపు చూశాడు. శారద తలొంచుకుంది

రమణమూర్తి ఆమెవేపే చూస్తున్నాడు.

శారద ఎందుకింత నిర్లిప్తంగా వుంది? ఆమె తనను గుర్తించలేదా? లేక గుర్తించీ నటిస్తోందా?

"కొద్దిగా చట్నీ వెయ్యమంటారా?" శారద అడుగుతోంది!

రమణమూర్తి ఇక ఆపుకోలేకపోయాడు

"శారదా! నన్ను గుర్తుపట్టలేదా?" అన్నాడు! శారద చెయ్యి వణికింది! ఆమె చేతిలోని స్పూన్ క్రింద పడింది

"శారదా! మాటాడవేం?" మెల్లగా అడిగాడు

చల్లనిగాలి సోకిన జలంధరంలా వణికిపోయింది శారద!

"రమణా!" శారద కళ్లల్లోంచి నీళ్ళు జారి చెక్కిళ్ళపై పడ్డాయి!

"శారదా" కంగారుపడ్డాడు రమణమూర్తి.

"రమణా! నిన్ను మళ్ళా చూస్తాననుకోలేదు" అంది శారద కొంగుతో కళ్ళు తుడుచుకుంటూ

రమణమూర్తి నిట్టూర్చాడు

"అవును! శారదా! నిజంగా నాకివ్వాళ చాలా ఆనందంగా వుంది" అన్నాడు.

"నాకూ చాలా ఆనందంగానే వుంది రమణా! నువ్వు కోరినట్లుగానే గొప్ప డాక్టరువయ్యావు! పేరు ప్రతిష్ఠలు సంపాదించావు" శారద గొంతులో నిష్ఠూరం ధ్వనించింది

"శారదా! దెప్పిపొడుస్తున్నావా?" బాధగా అన్నాడు

"లేదు! ఆనాటి నీ మాటలు జ్ఞాపకం తెస్తున్నాను" అంది శారద

"రమణమూర్తి మాట్లాడలేదు"

"రమణా! మీవాళ్ళందరూ బాగున్నారా?"

"ఆ!"

ఆ తర్వాత ఇద్దరిమధ్యా మౌనం రాజ్యం చేసింది! ఇద్దరి మనస్సుల్లోనూ ఎన్నో ప్రశ్నలు—ఎన్నో సందేహాలు

అవన్నీ బయటికి చెప్పుకుని సమాధానం పొందాలనివుంది! కానీ ఒక్కరికీ నోరు పెగలడంలేదు! మాట రావడంలేదు.


ఒకరినొకరు చూసుకుంటూ వుండిపోయారు

"అరె! డాక్టరుగారూ! అదేమిటి! అలా కూర్చుండిపోయారు!"

భుజంగరావు మాటల్తో వులిక్కిపడి ఇద్దరూ ఈ లోకంలోకి వచ్చారు.

శారద చటుక్కున లేచి నిలబడింది!

"డాక్టరుగారు ఏం తిననేలేదు! శారదా నువ్వుండికూడా చూస్తూ వూరుకున్నావేమ్మా?"



రమణమూర్తి కూడా లేచి నిలబడ్డాడు

"అర్జెంటు కేసొకటి వుంది! నేను వెళ్ళాలి. ఈసారి వచ్చినప్పుడు మీ ఆతిథ్యం తప్పక స్వీకరిస్తాను. నేను మందులని మా డ్రైవరు చేత పంపిస్తాను"

మరో మాటకు అవకాశం ఇవ్వకుండా గబగబా బయటికినడిచి కార్లో కూర్చున్నాడు రమణమూర్తి!

* * *

రమణమూర్తి వారానికి రెండుసార్లు వచ్చి పేషెంటుని చూస్తున్నాడు ఇంజక్షను ఇస్తున్నాడు

ఒకరోజు రమణమూర్తి వెళ్ళేసరికి శుభంకరావు పొలానికి వెళ్ళాడు రమణమూర్తి మామూలుగా పేషెంటుని చూసి వెళ్ళబోయాడు

"డాక్టర్!"

రమణమూర్తి వెనుదిరిగాడు.

శారద చేతిలో ట్రేతో నిలబడింది.

"వెళ్ళిపోతున్నారే!"

"అర్జెంటు కేసువుంది!" తడబడ్డాడు.

"కాఫీ తీసుకోండి" అంది ఆ మాటని కాదనలేకపోయాడు

తిరిగివచ్చి సోఫాలో కూర్చున్నాడు. శారద ట్రే టేబిల్ మీద పెట్టి అతనికెదురుగా కూర్చుంది.

"ఈమధ్య మీరు నన్ను తప్పించుకుని తిరుగుతున్నారు!" అంది శారద

"ఛ! అదేం కాదు!"

"మరి! ప్రతిరోజూ వస్తున్నా నన్ను పలకరించడంలేదే?"

రమణమూర్తి ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయాడు.

"రమణా! నువ్వు మొదటిసారి కన్పించిన రోజున నేనెంత ఆనందపడ్డానో తెలుసా! ఎడారిలోకి వసంతమొచ్చిందను కున్నాను. సముద్రంలో మునిగిపోతున్న నాకు ఆధారం దొరికిందనుకున్నాను. కాని... కాని... నువ్వు చాలా మారిపోయావు రమణా!"

రమణమూర్తి శారదవేపు ఆశ్చర్యంగా చూశాడు!

"శారదా! నువ్వేం మాట్లాడుతున్నావో నాకర్థం కావడంలేదు!"

"అవును రమణా! నీకర్థంకాదు అసలు నువ్వెప్పుడు నన్నర్థం చేసుకోడానికి ప్రయత్నించావు!" నిష్ఠూరంగా అంది

"శారదా! ప్లీజ్! నన్ను మాటల్తో బాధపెట్టకు? ఇప్పటికే నా దురదృష్టానికి నేనెంతో క్రుంగిపోతున్నాను!" బాధగా అన్నాడు రమణమూర్తి!

శారద కళ్ళు తళుక్కుమన్నాయి ముఖం వికసించింది

"రమణా! ఒక్క విషయం అడుగుతాను! సూటిగా చెప్తావా?" అంది శారద!

"అడుగు!"

"రమణా! ఇప్పటికీ నువ్వు నన్ను ప్రేమిస్తున్నావా?"

"ఇదేం ప్రశ్న శారదా?"

"చెప్పు రమణా"

"ఇప్పుడు నా సమాధానంవల్ల ప్రయోజనం ఏముంది?" నిర్లిప్తంగా అన్నాడు.

"పోనీ! ఇదయినా చెప్పు! మా ఆయన నీ పేషెంటు కదా! ఆయన జబ్బు తగ్గదు! అవునా!" సూటిగా అడిగింది.

"కావు! కాదు! తగ్గదు అది" కంగారుగా అన్నాడు.

శారద నవ్వింది.

"నాకు తెలుసు రమణా అది తగ్గేది కాదు"

"కాదు! నిజం! తగ్గుతుంది!" నొక్కి చెప్పాడు.

"... రమణా! బుకాయిస్తావ్! [illegible] కోసం కాదని నీకూ తెలుసు. [illegible] దాచుకుంటావా, ప్రత్యేకంగా [illegible] రమణా! [illegible] నాకు [illegible] నేను [illegible] కూడా [illegible] రోగాన్ని దాచిపెట్టి పెళ్ళి చేశారు! మా నాన్న ఇంత గొప్ప సంబంధం వచ్చిందని పొంగిపోయాడే కానీ అసలు విషయం తెల్సుకోలేక పోయాడు. జీతం, బత్తెం లేని ఒక దాసీదానిగా ఈ ఇంట్లో చేరాను రమణా! ఇకనైనా నాకీ ఇంటినుండి విముక్తి కలిగించవా?" దీనంగా అడిగింది.

ఆమె చెంపలమీద నుండి కన్నీరు జారి ఒళ్లో పడుతోంది.

శారద స్థితి చూసి కరిగిపోయాడు రమణమూర్తి.

"శారదా! నేనేం చెయ్యగలను?"

శారద లేచి రమణమూర్తి ప్రక్కన వచ్చి కూర్చుంది.

అతని భుజం మీద చెయ్యివేసి—

"రమణా! నువ్వు డాక్టరువి! నీకు మెడిసిన్ [illegible] అంటే... తెలుసు రమా!" అంది.

రమణమూర్తి తత్తరపోతూ "అంటే..." అన్నాడు.

"అదే కొంచెం అర్థమైతే...!" ఆర్ద్రతతో అంది!

"శారదా!" పిడుగుపడ్డట్టు ఎగిరి

## గాయం



యుద్ధంలో గాయపడ్డాడు సైనికుడు సన్యాసిరావు. రోజూ డాక్టరు రావడం గాయంపై అటూ ఇటూ వేలితో వెదుకుతూ చేస్తున్నాడు. ఆ బాధ భరించలేక ఒకరోజు...

ప్రతిరోజూ గంటల తరబడి ఓపికగా ఆ పుండుని గెలుకుతుంటే ఎలా. నొప్పితో ఛస్తున్నాను నేను" అరిచాడు సన్యాసిరావు

"మిగిలిన బుల్లెట్ అందులో వుండిపోతే ప్రమాదమయ్యే! దానికోసమే ఇన్ని రోజులుగా వెతుకుతున్నా..." అన్నాడు డాక్టర్.

"అలా అని ముందే చెప్పొచ్చుగా. ఆగండి దాన్ని నా జేబులోనే పెట్టుకున్నాను" తాపీగా చెప్పాడు సన్యాసిరావు

—ఉప్పల వరదరాజు (పొన్నూరు)

పడ్డాడు.

"శారదా!" నువ్వేమంటున్నావో తెలుసా?" భయం భయంగా అడిగాడు

శారద నవ్వింది

"ఆ! తెలిసే మాట్లాడుతున్నాను!" అంటూ అతని దగ్గరగా జరిగింది.

"రమణా! మనం చదుకునే రోజుల్ని ఒక్కసారి గుర్తు తెచ్చుకో! అప్పుడు నువ్వు నాకెన్ని ప్రేమలేఖలు వ్రాశావ్ నా అందాన్ని ఎంతో పొగిడేవాడివి మనిద్దరం కలిసి ఎన్నో సాయంత్రాలు కబుర్లు చెప్పుకుంటూ ఎంతో హాయిగా గడిపాం! మన భవిష్యత్తును గూర్చి ఎన్నో కలలు కన్నాం! అవన్నీ జ్ఞాపకం వున్నాయా? రమణా! నువ్వూ, నేనూ ఒకటైతే మన కలలన్నీ నిజమవుతాయి!" అతని భుజంమీద మెల్లగా నొక్కింది.

మెత్తని శారద చేతిస్పర్శ! వెచ్చని ఆమె వూపిరి! చెవిలో గుసగుసలాడుతున్నట్లున్న ఆమె మాటలు అతడిని ఏవో లోకాలకు తీసుకెళ్ళింది

"ఏవంటావ్ రమణా"

కళ్ళు విప్పి శారద వేపు చూసి ఏదో అనబోయాడు.

ఇంతలో –

"డ్రైవర్! డాక్టరుగారు లోపల వున్నారా?" బయట భుజంగరావు గొంతు విని, శారద చటుక్కున లేచి లోపలకు పరిగెట్టింది

రమణమూర్తి కంగారుగా లేచి నిలబడ్డాడు

భుజంగరావు లోపలికి వచ్చాడు

"డాక్టరుగారూ! టిఫిను తీసుకోకుండా వెళ్ళిపోతున్నారే?"

"అర్జంటు కేసు వుంది!"

రమణమూర్తి చకచకా బయటికి నడిచాడు

* * *

ఆ రాత్రి రమణమూర్తి చాలాసేపటి వరకూ నిద్రపోలేదు

ఏవేవో ఆలోచనలు అతని మనస్సులో సుడి తిరుగుతున్నాయి.

ఏవేవో దృశ్యాలు కళ్ళముందు కదలిపోతున్నాయి

ఎన్నో ఏళ్ళ క్రితం –

కాలేజీలో శారద ఇంటర్ చదువుతోంది రమణమూర్తి అదే కాలేజీలో డిగ్రీ చదువుతున్నాడు!

ఒక వర్షపు రోజు సాయంత్రం –

శారద కాలేజీ ప్రక్కనున్న చెట్టు క్రింద చినుకుల్లో తడిసిపోతూ - చలిగాలికి వణికిపోతున్న సన్నజాజి మొగ్గలా నిలబడి వుంది

అప్పుడే కాలేజీ నుండి బయటికొచ్చిన రమణమూర్తి ఆమెను చూసి "రండి! నా గొడుగులో వెడదాం! ఎంతసేపలా తడిసిపోతూ నిలబడ్తారు? రోడ్డుమీద ఒక్క రిక్షా కూడా లేదు!" అన్నాడు

శారద క్షణం ఆలోచించి ముందుకు వచ్చింది అదే వాళ్ళ పరిచయానికి నాంది. క్రమంగా ఆ పరిచయం స్నేహంగా – స్నేహం ప్రేమగా పరిణమించింది

బి ఎస్సి అయ్యాక రమణమూర్తి మెడిసిన్ కని మద్రాసు కాలేజీలో చేరాడు!

అది విని శారదా కళ్ళనీళ్ళు పెట్టుకుంది.

"శారదా! నేను డాక్టరై పేరు ప్రతిష్ఠలు సంపాదించడం నీకిష్టం లేదా?"

శారద నొచ్చుకుంటూ! "ఎందుకిష్టం లేదు రమణా కానీ అంతకాలం నిన్ను విడిచి వుండాలంటే బాధగా వుంది" అంది.

రమణమూర్తి నవ్వేస్తూ "శారదా అయిదేళ్లూ, అయిదు క్షణాల్లా గడిచి పోతాయి ఆ తర్వాత మనం హాయిగా జీవితం గడపొచ్చు" వుత్సాహంగా అన్నాడు

శారద ఏం అనలేకపోయింది

"శారదా! వారానికొక వుత్తరం రాయాలి తెలిసిందా?" అన్నాడు

శారద తలూపింది.

రమణమూర్తి మద్రాసు వెళ్ళి పోయాడు

ఆ అయిదేళ్లూ చదువు, కాలేజీ తప్ప మరో ధ్యాస లేకుండా గడిపాడు రమణమూర్తి. చివరికి ఇంటికి రాగానే పిడుగులాటి వార్త తెలిసింది.

'శారదకి పెళ్ళయింది!'

ఆ వార్త వినగానే అతని గుండె పగిలింది. పగిలిన తన గుండెని అతికించుకోలేక, ఎదుటివారి గుండెలనైనా సరి చెయ్యాలని హార్ట్ స్పెషలిస్టు అయ్యాడు. తన విధి నిర్వహణలో గతాన్ని కొంత మరిచిపోగలిగాడు.

మళ్లా ఉరుములేని పిడుగులా శారద ఇప్పుడు ప్రత్యక్షమైంది. రమణమూర్తి మనసులో సుడిగాలి రేపింది.

ఇంతలో గాలికి కిటికీ తలుపులు గట్టిగా కొట్టుకోగా. రమణమూర్తి వులిక్కిపడి లేచి కిటికీ దగ్గరగా వెళ్ళాడు.

ఎదురుగా శారద నిలబడి "రమణా! కొద్ది అశ్రద్ధ, కొద్ది అజాగ్రత్త చాలు నన్ను రక్షించడానికి ప్లీజ్! నన్ను రక్షించవా" అని అడుగుతున్నట్లనిపించింది.

రమణమూర్తి వులిక్కిపడ్డాడు.

అశ్రద్ధ-అజాగ్రత్త

ఉహూ తనవల్ల కాదు.

తను డాక్టరు.

విధినిర్వహణ తన ప్రథమ కర్తవ్యం.

---

## అప్పులో రికార్డు!




మనదేశం అతి ఎక్కువగా అప్పు చేస్తోందని మనం అనుకొంటూ ఉంటాం! అలా అనుకొంటున్న మన కళ్ళు తెరవడానికి ఈ మధ్య ఒక వార్త వెలువడింది. ప్రపంచంలో అతి ఎక్కువగా అప్పులు చేసే దేశం ఇజ్రాయిల్ అట! ప్రస్తుత అంచనాల ప్రకారం ఆ దేశం ఇరవై వేల కోట్ల రూపాయల అప్పులో మునిగి ఉందట! ఎలాగైతేనేం కనీసం ఈ విషయంలో మనదేశం కాస్త ఫర్వాలేదని పిస్తోంది! చూద్దాం! ఇదెన్నాళ్ళ ముచ్చటో!

—జూపిటర్

---

ప్రాణాలి కాపాడే హక్కేగాని తీసే హక్కులేదు

వారం రోజుల క్రితం తన పేషెంటు రాజా తనతో అన్నమాటలు జ్ఞాపకం వచ్చాయి అతనికి.

"డాక్టరుగారూ! నాకు బ్రతకాలని వుందండీ! నన్ను బ్రతికించండి! నాకు జబ్బు తగ్గకపోయినా, నన్నిలా మంచంలోనైనా వుండేటట్లు చేయండి నేనెక్కడ నుంచి కదలకపోతే మాత్రం ఏముందండీ ఈ మంచం మీద పడుకునే, ఈ కిటికీలో నుంచి సృష్టిలోని అందాల్ని తనివితీరా చూస్తాను. నా కిటికీ పక్కనున్న చెట్టు మీది పక్షుల కలకూజితాలు చిగురాకుల చిరుసవ్వడి వింటూ హాయిగా కాలం గడిపేస్తానండీ! ప్లీజ్! డాక్టర్! నన్ను చావనీకండి బ్రతికించండి."

రమణమూర్తి హృదయం ద్రవించి పోయింది.

"బాబూ! నిన్ను బ్రతికిస్తాను! చావనియ్యను" అనుకున్నాడు రమణమూర్తి.

"రమణా నామాటేం చేశావు?" శారద ప్రశ్నిస్తోంది.

రమణమూర్తి మనస్సులో సంచలనం ప్రారంభమైంది.

శారద-రాజా.

తన ప్రియురాలు పేషెంటు.

శారద తనకు దక్కితే ఆమెతో తను పొందబోయే సుఖం.

మరొకప్రక్క వృత్తిధర్మం.

వీటితో-ఈ ఆలోచనల్తో అతని మనస్సు అలసిపోయింది.

ఇక చివరగా అనుకున్నాడు.

"ఎంతో కాలం శ్రమించి కృషి చేసి కళాఖండం పూర్తవుతుంటే తృప్తి-అనుభూతిని పొందుతూ వుంటాడే. ఆ కళాకారుడు ఎంతో ఆనందం పొందుతాడు. తన జీవితం ధన్యమైందనుకుంటాడు. అలాగే డాక్టరుగా తను శ్రమించింది పేషంటు కోసం. నిద్రాహారాలు మాని, రోగంతో పోరాడి చివరకు గెలిస్తే అప్పుడు తను పొందే ఆనందమే నిజమైన ఆనందం...

అప్పుడే! తను తృప్తిగా శ్రమిస్తాడు.

"నిజమైన ఆనందాన్ని పొందలేడు" మరోసారి స్పష్టంగా అనుకున్నాడు రమణమూర్తి.

అతని ఆలోచనకు ఆకాశం పక్కున నవ్వింది. ఆ నవ్వుకు తారలు కలసిపడి మెరిసి మురిసి గోల చేస్తున్నాయి. చూస్తుండగానే మబ్బులు కమ్మకొచ్చి భూమికి ఆహ్లాదం కల్గిస్తున్నట్లుగా వర్షం ప్రారంభమైంది.

* * *

అలా ప్రారంభమైన వర్షం రెండ్రోజులు సాగింది. మన్నూ మిన్నూ ఏకమై పోయాయి.

రమణమూర్తి ఆ రెండ్రోజులు రాజాని చూడటానికి వెళ్ళలేకపోయాడు.

రెండోరోజు సాయంత్రం డ్రాయింగ్ రూమ్‌లో కూర్చొని నాయర్ ఇచ్చిన టీ తాగుతూ మెడికల్ జర్నల్ తిరగేస్తున్నాడు.

ఇంతలో తలుపు చప్పుడయింది.

రమణమూర్తి లేచివెళ్ళి తలుపుతీశాడు.

రివ్వున జల్లు వచ్చి ముఖాన కొట్టింది.

ఆ జల్లుతో పాటు ఒక స్త్రీ లోపలకు వచ్చింది.

తలుపువేసి వెనక్కి తిరిగిన రమణమూర్తి ఆ స్త్రీని చూసి ఆశ్చర్యపోయాడు

శారదా...జలకన్యలా వుంది.

"శారదా! ఏమిటింత వర్షంలో వచ్చావ్" అంటూ లోపలికెళ్ళి టవల్ తీసుకొచ్చి ఆమెకిచ్చాడు.

"తల తుడుచుకో" అన్నాడు.

బీరువాలోంచి తన తల్లిది చీర, జాకెట్టు తీసి ఇచ్చాడు.

"ముందు ఆ గదిలోకెళ్ళి బట్టలు మార్చుకో" అన్నాడు.

శారద లోపలికెళ్ళి బట్టలు మార్చుకుంది.

రమణమూర్తి వేడి వేడి 'టీ'తో ఎదురొచ్చాడు.

"తీసుకో శారదా"

శారద 'టీ' కప్పు అందుకుంది. ఇద్దరూ సోఫాలో కూర్చున్నారు. రమణమూర్తి శారదవైపే చూస్తున్నాడు

"ఏమిటలా చూస్తున్నారు!"

"నువ్వే" చిలిపిగా నవ్వుతూ అన్నాడు

శారద సిగ్గుపడింది.

"నిజం శారదా! ఈరోజు అద్భుతంగా వుంది. శారదా! ఈ చల్లని వాతావరణంలో నీ ఎదురుగా ఇలా కూర్చుంటే... మనస్సు ఎక్కడెక్కడికో తేలిపోతోంది" పరవశంగా అంటున్నాడు

"రమణా! ఈ ఆనందాన్ని శాశ్వతంగా అనుభవించాలనే వచ్చాను" అంది శారద!

"అంటే" అతని కనుబొమలు ముడిపడ్డాయి

"మరేం లేదు! మా ఆయన-అంటే నీ పేషెంటు ఈ వుదయం చనిపోయాడు రమణా" ఎంతో తాపీగా చెప్పింది శారద.

ఆకాశం వురిమింది. పెద్దగా పిడుగు పడింది

రమణమూర్తి స్తంభించిపోయాడు.

"ఆయన పోయాక ఇక నాకు అక్కడ స్థానమేముంది? రమణా! ఆయన సేవ కోసం వచ్చాను! ఆయన వెళ్ళిపోయాడు. ఇక నేను వచ్చేశాను" అంటూ శారద రమణమూర్తి పక్కన వచ్చి కూర్చుంది



"రమణా! ఇక మన కలల్ని నిజం చేసుకుందాం! జీవితాన్ని కలలాగా గడుపుదాం" శారద అతని చేతిని అందుకుని—

"రమణా! మాట్లాడవేం?" అంది

రమణమూర్తి ఆమెవేపు వెర్రిగా చూశాడు.

"రమణా! ఆనాడు మా నాన్న మూర్ఖత్వం వలన నా చెల్లెళ్ళ పెళ్ళికి డబ్బుకోసం అలా బలైపోయాను. ఇక ఇప్పుడు ఆకాశంలోని పక్షుల్లా మనకు స్వేచ్ఛగా ఎగిరిపోయే అవకాశం లభించింది రమణా" ఆనందంగా చెప్తోంది.

రమణమూర్తి చైతన్యం లేని శిలలా—ప్రాణంలేని శవంలా కూర్చుండిపోయాడు.

అతని మనస్సులో కోటి తుఫానుల హోరు

"రాజా చచ్చిపోయాడు"

"డాక్టర్! నన్ను బ్రతికిస్తారు కదూ!" అంటూ తనని వేడుకున్న రాజా! "తప్పక నిన్ను కాపాడతాను" అని తను మాటిచ్చిన రాజా చనిపోయాడు

ఎలా? రెండ్రోజుల క్రితం వరకు బాగా వున్న రాజా ఎలా చచ్చిపోయాడు

ఆకాశంలో మెరుపు మెరిసింది

మనసులో ఎవరో మెదిలారు

తనని ప్రశ్నిస్తున్నారు

"నువ్వే కదా రాజాని చంపింది"

"నేనా?"

"అవును నువ్వే! నిన్న రాజాకి ఇంజక్షన్ ఇవ్వాలి! ఇవ్వకపోతే ప్రమాదమని తెలుసు! తెలిసీ వెళ్ళలేదు"

"కాని వర్షం..."

"వర్షం కాదు! అది ఒక వంకమాత్రమే! ఇంతకంటే తుఫానులో వెళ్ళి పేషెంట్లను చూశావు అవునా! కాదా?"

"కాదు...కాదు...!"

"అరవకు నీకు శారద కావాలి! శారదతోడి జీవితం కావాలి! అందుకే! శారదని నీదాన్ని చేసుకోవాలని రాజాని చంపావు. నీ అశ్రద్ధ వలన. నీ అజాగ్రత్త వలన రాజా చనిపోయాడు. నువ్వే...నువ్వే... హంతకుడివి...నువ్వు డాక్టరువి కావు... హంతకుడివి..."

రమణమూర్తి తట్టుకోలేక పోయాడు.

చటుక్కున లేచి నిలబడ్డాడు

"అవును! నేను హంతకుడిని...డాక్టరుని కాదు ... హంతకుడిని" బిగ్గరగా అన్నాడు రమణమూర్తి

"రమణా"

శారద భయం భయంగా చూస్తూ అతని చేతిని పట్టుకుంది

రమణమూర్తి ఆ చేతిని విదిలించుకున్నాడు

రెండు చేతులతో జుట్టుపీక్కున్నాడు. తలలోని నరాలు చిట్లిపోతున్నట్లనిపించింది శరీరం వణికిపోతోంది నిప్పుల కొలిమిలో నిలబడినట్టుగా వుంది

ఆ వేడిమికి—ఆవేదనకి తట్టుకోలేక పోయాడు

"నేను హంతకుడిని" పిచ్చిగా అరుస్తూ తలుపు తీసుకుని బయటికి వచ్చాడు

శారద కంగారుగా లేచి తలుపు దగ్గరగా వచ్చింది రమణమూర్తి పిచ్చిగా అరుస్తూ—చిక్కని చీకట్లోకి అగమ్య గమ్యంలోకి పరిగెత్తుకు పోసాగాడు.

ఆ పిచ్చివాడిని చూస్తూ వర్షపు రాత్రి ఒక్కసారి ఫక్కుమని నవ్వి—ఆ తర్వాత జాలిగా కన్నీళ్ళు కార్చింది